కథ

# అలౌకికం

''మన సంతోషాన్ని పదిమందితో పంచుకుంటేనే తప్ప అది మనకు నిజమైన సంతోషాన్నివ్వదు. అలాగే మన బాధనూ ఇతరులతో చెప్పుకుంటే ఆ బాధ సాంద్రత క్రమంగా తగ్గి మనకు మొదట్లో వున్నంత ఫీలింగ్ వుండదు. అందుకే అంటారు నీ సంతోషాన్నిగానీ, విషాదాన్నిగానీ ఇతరులతో పంచుకో. అప్పుడే అది నిజమైన అనుభూతినిస్తుంది అని. అదీ నా పాలసీ'' అన్నాడు హేమప్రసాద్.

వాడంతే! మనసులో ఏదీ దాచుకోడు. అన్నీ అందరికీ చెప్పేస్తుంటాడు. అందుకేనేమో వాడెప్పుడూ సంతోషంగా వుంటాడు. నిజంగా అలా వుంటాడో లేదో తెలీదుగానీ అలా వున్నట్లు పదిమందికీ అనిపిస్తాడు.

వాడి థియరీ కరెక్టేనేమో అనిపిస్తుంది ఒకోసారి-ఎందుకంటే మన బాధల్ని మనం మనలోనే దాచుకుని మనలో మనమే కుమిలిపోతుంటే ఆ బాధ గుండెల్లో నిక్షిప్తమై అలాగానే వుంటుంది తప్పితే పరిష్కారం దొరకదు. అదే దాన్ని పదిమందికీ చెబితే ఒక్కొక్కరు ఒక్కోవిధంగా ఆలోచించి పదిరకాల సలహాలిస్తారు. వాటిని పాటించామా? లేదా? అనేది కాదిక్కడ ముఖ్యం. వాళ్లు చెప్పినవిధంగా మనం కూడా మనకున్న సమస్యను మరో కోణంలోంచి ఆలోచించగలిగే విధానం అలవాటవుతుంది

కానీ-వాడి అభిప్రాయంతో నేనేకీభవించలేదు. ఎందుకంటే 'కొన్ని విషయాలు ముఖ్యంగా ప్రేమలాంటివి రహస్యంగా వుండకపోతే అది మనకు నిజమైన సంతోషాన్నివ్వదు' అంటాడు ఇంగ్లీషు రచయిత ఆర్థర్ మిల్లర్.

కాలం గడుస్తున్నకొద్దీ నాగావాడి ప్రభావం నామీద బాగా పడసాగింది. వాడు చెప్పిన థియరీతో నేను ఏకీభవించి వుండేవాణ్ణి కానేమో బహుశా యూనివర్శిటీలో నాకు మాలతి పరిచయమై ఆ పరిచయం ప్రేమగా మారకపోయి వుండి వుంటే...

★ ★ ★

''గుడికెళ్లొద్దామా?'' గోరింటాకు వల్ల ఎర్రగా పండిన చేతివేళ్లవంక చూసుకుంటూ అడిగింది మాలతి.

''సారీ మాలతీ! నువ్వెళ్లిరా. నువ్వొచ్చేవరకూ నేనిక్కడే వెయిట్ చేస్తుంటాను'' అన్నాన్నేను. గుడికెళ్లేది మానసిక ప్రశాంతత కోసం. ఆ గుడిగంటల చప్పుళ్ల మధ్యా, జనాల తొక్కిసలాటల మధ్యా దురదృష్టవశాత్తూ నాకు మానసిక ప్రశాంతత లభించదు.

''ఎందుకు రావు? నీకు దేవుడి మీద నమ్మకం లేదా?''

''దేవుడి మీద నమ్మకం వుంది. కానీ గుళ్లోకి వెళ్లడం...చేతులెత్తి నమస్కరించడం...ఇవన్నీ నాకు నచ్చవు.''

''ఎందుకు నచ్చవు? దేవుడి మీద భక్తి వుంటే దాన్ని అలా ప్రదర్శించుకోవడంలో తప్పేముంది?'' సాయంకాలం నీరెండ ఆమె చెవి లోలాకుల మీద పడి ఏడురంగులుగా విశ్లేషణం చెందుతుంది.

''నేననేదీ అదే. దేవుడి మీద భక్తి వుంటే చాలు. దాన్ని ఇలా ప్రదర్శించుకోవలసిన అవసరం లేదు.''

''చేతులెత్తి దేవుడికి దణ్ణం పెట్టడం అంటే జనాల మధ్య నిలబడి వాళ్లమధ్య మన భక్తిని ప్రదర్శించుకోవడం కాదు. ప్రతిచోటా మనల్ని వెన్నంటి వుండి నడిపించే ఆ భగవంతుడికి నమస్కరించడంలో తప్పేముంది?''

''తప్పొప్పుల గురించి నేనెపుడూ ఆలోచించలేదు. నాకు నచ్చదు. అంతే!''

'నేనడిగేదీ అదే. ఎందుకు నచ్చదూ అంటున్నాను. అయినా నేనో ప్రశ్న అడుగుతాను. సమాధానం చెబుతావా?'' అంది మాలతి.

ప్రతి మనిషికీ తమకంటూ కొన్ని అభిప్రాయాలూ, అభిరుచులూ వుంటాయి. వాటిని మార్చడం ఎవరి తరమూ కాదు. మాలతి ఎందుకు నన్నంతగా ... అడుగుతుందో నాకైతే అర్థం కావడం లేదు. బహుశా నన్ను మార్చాలని ప్రయత్నిస్తోందా? అయినా నేనే చెబుతున్నాను నేనేమీ ఎథీస్ట్‌ని కాదని. గుళ్లోకి వెళ్లడం ఇష్టం లేకుంటున్నానంతే!

''చెబుతాను'' అన్నాను ఆమె ఏం అడగబోతోందో అర్థంగాక.

''దేవుడు నీకేమి ఇవ్వలేదు?'' ఆమె ఏం అడిగిందో క్షణంసేపు అర్థం కాలేదు. అయ్యాక చాలాసేపు ఆలోచించాను.

మంచి చదువు, మంచి స్నేహితులు, దేనికీ లోటులేని కుటుంబంలో పుట్టడం, బంధువులూ, డబ్బూ...అన్నీ ఇచ్చాడు. ఇంకా ఏం కావాలి? అయినా ఇంతకంటే ఎక్కువ ఇవ్వడానికి అసలేమున్నాయని?


''అన్నీ ఇచ్చాడు'' అన్నాను-తర్వాత ఏం అడగబోతుందో ఊహించడానికి ప్రయత్నిస్తూ.

''అన్నీ ఇచ్చిన ఆ భగవంతుడికి నీ కృతజ్ఞతను ఇలా చెప్పుకోవడం వల్ల నీకొచ్చిన నష్టమేంటి?''

నిజమే. నేనిన్నిరోజులూ అలా ఆలోచించలేకపోయాను. ఇన్ని ఇచ్చిన ఆ భగవంతుడికి నా కృతజ్ఞతను చెప్పుకోవడానికి నాకు సిగ్గెందుకు? ఆ దేవ దేవుడికి చేతులెత్తి నమస్కరించడం వల్ల నాకొచ్చిన నష్టమేంటి? ప్రపంచంలో ఎన్నో కోట్లమందికి తినడానికి సరైన తిండీ, కట్టుకోవడానికి బట్ట, వుండటానికి ఇల్లూ...లేవు. వాళ్లందరితో పోల్చుకుంటే నేను చాలా సుఖంగా, సంతోషంగా జీవిస్తున్నాను. మరి అలాటి జీవితాన్ని పొందిన నేను ఎంతసేపూ నా కోణంలోంచే ఆలోచించానుగానీ వేరేవిధంగా ఎందుకు ఆలోచించలేకపోయాను?

నాలో వున్న మైనస్ పాయింట్ ఏమిటంటే-ఒక సమస్యను ఒక కోణంలోంచే ఆలోచించి నూరు శాతం అదే కరెక్టనుకుంటాను. అనుకున్నదాన్ని అమలు జరిపిన తర్వాత వేరెవరైనా 'ఇలా ఎందుకు చేశావు? అలా చేసి వుంటే ఇంకా బావుండేది కదా?' అన్నపుడు నాకు మరో కోణం ఏంటో, అదే సమస్యకు పరిష్కారాన్ని ఇంకోవిధంగా ఎలా ఆలోచించవచ్చో తెలుస్తుంది. ముందుగానే నేనెందుకు అలా ఆలోచించలేకపోయానని బాధేస్తుంది. విచిత్రం ఏంటంటే-తప్పు జరిగిన ప్రతిసారీ అలానే అనుకుంటాను. ఎప్పటికప్పుడు 'ఈసారి అలా జరగకూడదు' అనుకుంటాను. చివరికి ఎలా చెయ్యకూడదనుకుంటానో అలానే చేస్తాను.'

మాలతి అడిగిన ఆ ప్రశ్నకు నాదగ్గిర సమాధానం లేదు. నాదగ్గిర సమాధానం లేదన్న సంగ



ఆమెకూతెలుసు. మిన్నకుండిపో యాను.
క్రమక్రమంగా నా ఆలోచినల , ఆలోచనావిధా
నంలో మార్పు రాసాగింది. లా అని ఎక్కడ
దేవుడి బొమ్మ కనిపిస్తే దానికి ముక్కుతున్నానని
కాదు. ఇంతకుముందైతే 'ఎం కు నమస్కరిం
చాలి?' అనుకునేవాణ్ణి. ఇప్పు 'దణ్ణం పెట్టడం
వల్ల నాకొచ్చిన నష్టమేంటి?' నుకుంటున్నాను.
పెడుతున్నాను కూడా.

అదీ మొదలు! ఆ తర్వాత ాలా విషయాల్లో
మాలతి ప్రభావం నామీద పడి . మాలతి మంచి
చిత్రకారిణి. ఒక బొమ్మ ే ంటపుడు తీసుకో
వలసిన మెళుకువలు నాకు ప్పేది. ఆమె పరి
చయం
కా తకాలం తీరిక సమయాల్లో బాతాఖానీ నా
హాబీ. ఆమె పరిచయం తర్వాత మ్యూజిక్ వినడం,
సాహి త్యాన్ని చదవడం, మనసు స్పందించినపుడు
ఒక ిత్రం గీయడం అలవాటు చేసుకున్నాను.
ఇలా ఒక కొత్త అలవాటు మనసుకు ఎంత ఉల్లా
సాన్నీ ఉత్తేజాన్ని ఇస్తాయో, ప్రపంచంలోని మను
షులు చాలామంది నిజమైన ఆనందాన్ని ఎలా
మిస్ వుతున్నారో, అసలు నిజమైన ఆనందం

డ్డా సుబ్బారెడ్డి

అంటే ఏమిటో కూడా తెలీకుండా చాలామంది ఎలా జీవితాన్ని వృధాగా, వ్యర్థంగా, మెకానికల్గా, చాలా రొటీన్గా గడుపుతున్నరో అర్థమైంది. ఒకమ్మాయి ఒకబ్బాయికి ఎంత ఇన్స్పిరేషన్ ఇస్తుందో మాలతి పరిచయం తరువాత నాకు ప్రాక్టికల్గా అవగతమైంది.

అయితే, ఒకటి మాత్రం నిజం-ఆపోజిట్ సెక్స్ పరిచయమైతే మనిషికి సున్నితత్వం అలవాటవుతుంది. సున్నితత్వం అంటే చిన్న చిన్న విషయాలకు కూడా బాధపడటం కాదు. చాలా చిన్న చిన్న విషయాలకు కూడా ఆనందపడగలిగేట్లు తయారవడం, ఎదుటివాళ్లకు అందులో ప్రత్యేకంగా ఏమీ అన్పించకపోయినా తను మాత్రమే స్పందించగలగడం. అమ్మాయి స్నేహంలో అంత ఆనందం వుంటుందనీ మాలతి పరిచయమయ్యాకే తెలుసుకున్నాను.

మాలతి మొట్టమొదటగా నాకు యూనివర్శిటీ లైబ్రరీలో పరిచయం. ఆమె పరిచయమైన రోజు నాకు నిద్ర లేదు. మనసంతా ఇతమిద్ధంగా ఇది అని చెప్పుకోలేని ఒక భావోద్వేగమైన అనుభూతి. ఆరోజు రాత్రి నేనాలోచించాను. ''మాలతితో నా అనుబంధానికి అర్థమేమిటి? మా ఇద్దరి మధ్యా వుండే బాధేమిటి? ప్రేమా? ఆ క ్ ్ణ ా ? స్నేహమా? లేక వీట న్నిటికీ అతీతమైన ఇంకేదైనాఫీలింగా? ఒకవేళ ఇదే అయితే-దాని అర్థమేమిటి?'' అని.

పదహారు పద్దెనిమిది వయసులో కలిగేది ఆకర్షణ. దానికి బలమైన పునాదులు ఏమీ అక్కర్లేదు. అవకాశం దొరికితే చాలు. అల్లుకుపోతుంది. మా వయసు అలాటిది కాదు. కాబట్టి మాది ఆకర్షణ కాదు. ఇక మిగిలింది ప్రేమ, స్నేహం.

ప్రేమ, స్నేహం ఈ రెండూ ఏ పాయింట్ దగ్గర విడిపోతాయో నాకు తెలీదు. అందుకే-మాలతి పట్ల నా ఫీలింగ్ ఏమిటో నాకు స్పష్టంగా తెలిసిరాలేదు (అయితే-మాలతి పట్ల నా ఇష్టానికి అర్థ

మిటో చాలా రోజుల తర్వాత హేమప్రసాద్ కలిసి వివరించి చెప్పాక అర్థమైంది).

రెండు సంవత్సరాలు గడ ు యూనివర్శిటీ చదువు ముగిశాక-యూనివర్శి టీ ఆడిటోరియం దగ్గర-నేనూ మాలతీ విడిపోబో తున్నపుడు-చివరి సారిగా-మాలతిని చూస్తూ నే చెప్పాను.

''నీతో నా స్నేహం వ చిదీ, వాస్తవమైనదీ-హృదయపూర్వకమైనదీ అయితే, భవిష్యత్తులో నీ మదిలోకి నాగురిం ిన తలంపుగానీ, నాకు సంబంధించిన ఆలోచ గానీ వస్తే నువ్వు బాధపడతావు-నా అంత మం ి స్నేహితుడి ఎడబాటుకి'' అని.

నామాట విని మాలతి ఏడ్చింది. ఏడుస్తూ అంది. ''మిమ్మల్ని చూడకుం డా నేను వుండగలనా?'' అని. ''అసలు మీరెం దుకు నాకు పరిచయమయ్యారు. నాకెందుకు దగ్గరయ్యారు? ఇపుడు విడిపోతూ నన్నెం దుకిలా ఏడిపిస్తున్నారూ?''

ఆమె ఎంత మథనపడుత ో ఆ మాటలందో నాకర్థమవుతూనే వుంది. కానీ విడిపోక తప్పదు. నేనన్నాను. ''మనిషి ప్రతి విష యం గురించి తెలుసుకోవాలి. ప్రతిదాన్నీ అనుభవిం చి చూడాలి. కానీ దేన్లోనూ ఇన్‌వాల్వ్ కాకూడదు అని భగవద్గీతలో చెప్పబడింది. ఆడ, మగ మధ్య ఎటాచ్‌మెంట్ వున్నపుడు ఎంత సంతోషంగా అ న్పిస్తుందో డిటాచ్‌మెంట్ సమయంలో కూడ మన ఫీలింగ్స్‌ను కంట్రోల్ చేసుకోవడానికి మనం మానసికంగా ప్రిపేరయి వుండాలి. మనం చేసే ప్రతి పనీ మన కంట్రోల్‌లో వుండాలి.

ఇవాళ మనం విడిపోయి ిన దైనందిన కార్యక్రమాల్లో పాల్గొంటుంటే అ ుడు కూడా నాగురించి ఆలోచన నీకూ, నీగురి ంచిన ఆలోచన నాకు వస్తుంది. రోజూ ఇలాగే జ రుగుతుంది. కొన్నాళ్లకు అది రొటీన్ అవుతుంది- రోజూ భోజనం చేసినట్లుగా. ఎపుడైతే ఏదైనాసరె రొటీన్ అయిందో అప్పటివరకూ దానిమీదున్న ఆసక్తి, అభిలాష తగ్గిపోతుంది. క్రమంగా మన ఆలోచనల మధ్య ఆకర్షణ తగ్గి మా మూలై పోతుంది.''

ఆమె ఏడ్చింది. వెక్కి వెక్కి ఏడ్చింది. నిజమే. ఎపుడో కొన్ని సంవత్సరాల తర్వాత వచ్చే ఎటాచ్‌మెంట్‌ను తలుచుకుని ఇప్పుడే దగ్గిర తనాన్ని అంత తొందరగా వ దిలిపోవడం మాటల్లో చెప్పినంత సులభమా!

అదీ స్త్రీని ఆ స్టేజీవరకు తీసుకువచ్చి 'ఇక నిన్ను నువ్వు కంట్రోలు చేసుకో, ఇదంతా మామూలే' అని చెబితే తన చేష్టలను ఆమె ఎలా స్వాధీనపరుచుకోగలుగుతుంది?

ఆ రోజు-

ఒకటి పడ్డాక, మేమిద్దరం విడిపోతున్నపుడూ, ఆమె వెక్కి వెక్కి ఏడుస్తుంటే 'ప్లీజ్ కంట్రోల్ యువర్ సెల్ఫ్' అని చెప్పడానికి, కంట్రోలు చెయ్యడాని నేను చాలా కష్టపడాల్సొచ్చింది.

అలా మేం విడిపోయాం.

★ ★ ★

'నా ఎడబాటు నీకు బాధను కలిగిస్తుందనీ- కొన్నాళ్లకు మన ఆలోచనల్లో మనమధ్య ఆకర్షణ తగ్గి అది రొటీన్ అన్పించినపుడూ ఇప్పటంత బాధ వుండదనీ' మాలతితో చెప్పడమైతే చెప్పాను గానీ ఆ తర్వాత చాలా రోజులు నన్ను నేను కంట్రోలు చేసుకోలేకపోయాను.

పౌర్ణమినాటి శశిరేఖలను చూసినా, సముద్రం ఒడ్డున నిలబడి దూరంగా భూమీ ఆకాశం కలిసే చోటును చూసినా, అపురూపమైన సంగీతం, అద్భుతమైన దృశ్యం, పెయింటింగ్...వీటిల్లో దేన్ని ఆస్వాదించబోయినా తను గుర్తొచ్చేది. తన కంఠం గుర్తొచ్చేది. తను నాతో మాట్లాడిన ప్రతి మాటా గుర్తొచ్చేది. ఆ తర్వాత ఇక ఆమె గురించిన ఆలోచనలే.

మాలతి ఇపుడేం చేస్తుంటుంది? నాలాగే ఆలోచిస్తుంటుందా? ఒకవేళ నాగురించి ఆలోచిస్తూ వుంటే ఏమని ఆలోచిస్తుంటుంది? ఆమె సంతోషంగా జీవిస్తూ వుంటుందా? లేక నాలాగే తన గురించి నేనాలోచిస్తూ దిగులుగా వున్నట్టు తను నాగురించి ఆలోచిస్తూ బాధపడుతుంటుందా? ఇవే ఆలోచనలు. రొటీన్ అవుతుందనుకున్న నా అభిప్రాయం తప్పయి కొన్నాళ్లకు 'ఆమెను చూడకపోతే నేనుండలేనేమో' ననే సందేహం వచ్చింది.

సరిగ్గా అప్పుడు-

నాకు హేమప్రసాద్ తారసపడ్డాడు. వాడూ నేనూ మంచి స్నేహితులం. చిన్నప్పటినుండీ కలిసే పెరిగేం. కలిసే తిరిగేం. కలిసే చదువుకున్నాం. అయితే డిగ్రీ పూర్తిచేసిన తర్వాత వాడు ఎం.సి.ఎ.లో చేరాడు. నేను యూనివర్శిటీ పోస్ట్ గ్రాడ్యుయేషన్‌లో చేరాను. రోజులు...అంటే దాదాపు రెండు సంవత్సరాల తర్వాత తిరిగి మేం కలుసుకున్నాం. వాడికీ నాకు రహస్యాలంటూ ఏమీలేవు. అందుకే- ఆలోచనలు, నా అనుభూతులు, మాలతికీ నాకూ మధ్య జరిగిన సంఘటనలూ, ప్రస్తుతపు నా ఆలోచనా విధానం...అన్నీ వాడికి చెప్పాను.

వాడు అంతా విన్నాడు. విని చెప్పాడు.

''నాకు తెల్సినంతవరకూ ఆడ మగ మధ్య పరిచయం ఇలాగే ప్రారంభమై నూటికి దాదాపు తొంభై ఎనిమిది శాతం ఇలాగే ముగుస్తుంది. విడిపోయిన కొన్నాళ్లకు పాత ప్రేమను మరిచిపోయి మరొకర్ని ప్రేమించీ ఇంకొకర్ని పెళ్లిచేసుకుని బ్రతికేస్తుంటారు. కొంతమంది పిరికివాళ్లు మాత్రం పాత జ్ఞాపకాలను తల్చుకునీ తాము బాధపడుతూ తమ జీవిత భాగస్వామికీ ఆనందం లేకుండా అవే ఊహల్లో బ్రతుకుతుంటారు.''

వాడు ప్రేమించుకుని విడిపోయిన వాళ్లగురించి చెబుతున్నాడు. మధ్య మధ్యలో 'ఇలాగే జరుగుతాయి' అని నాగురించి ప్రస్తావిస్తున్నాడు. వాడు చెప్పింది విని నాక్కోపం వచ్చింది.

నేనన్నాను. ''చూడూ...నువ్వనుకుంటున్నట్టు మేమిద్దరం ప్రేమించుకోలేదు. మా ఇద్దరి మధ్యా వుండేది కేవలం స్నేహబంధమే. నువ్వు ప్రేమించుకుని విడిపోయిన వాళ్లగురించి చెబుతున్నావ్.''

నామాట విని బహుశా వాడికీ కోపం వచ్చిందేమో కొంచెం సీరియస్‌గానే అన్నాడు. ''నేనూ అదే చెప్పబోతున్నాను. మీరిద్దరూ ఒకర్నొకరు ప్రేమించుకున్నారు. మీ ఇద్దరిమధ్యా జరిగిన సంభాషణలూ, సంఘటనలూ అదే విషయాన్ని బలపరుస్తాయి. కానీ మీ మాటల్లోనూ చేతల్లోనూ ప్రేమ అనే పదం ఎక్కడా రాకుండా జాగ్రత్తపడ్డారు. మీరు ఇంకా ఆ స్నేహం అనే ముసుగులోనే వున్నారు. విచిత్రం ఏంటంటే-మీరు ప్రేమించుకుంటున్నారనే విషయం మీ ఇద్దరికీ తెలుసు. కానీ ఇతరుల ముందు అలా చెప్పుకోవడానికి ఇష్టపడక దాన్ని కేవలం ఫ్రెండ్‌షిప్‌గానే ఎస్టాబ్లిష్ చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు.

మనసులో ఒకరకంగా ఆలోచించడం, పైకి మరోలా ప్రవర్తిస్తూ దానినే నమ్మినట్టు కనపడటం...అంతా ఇపోక్రసీ! ద్వంద్వ ప్రవృత్తి!!

'నిన్ను చూడకుండా నేనుండగ



ఆనా?'' అన్న ఆమె ప్రశ్నకు అ మేమిటి? కేవలం స్నేహమేననంటావేమో. కాదు. దుకంటే- మనిద్ద రమూ చిన్నప్పటి స్నేహితుం. మరి మనం ఎపుడూ అలా అనుకోలేదే. ంటే...మీ ఇద్దరి మధ్యా బియాండ్ ఫ్రెండ్‌షిప్ ఏదో వుందన్న మాట. ఇదంతా ఆమె స్త్రీ అం నందువల్ల కలిగిన ఫీలింగే తప్పితే ఫ్రెండ్‌షిప్ కాక ఇందులో మరేమీ లేదు అని వాదించబోతావేమో. అదీ నిజం కాదు. ఎందుకంటే- స్నేహం అనేది ఆ , మగ అనే లింగ బేధాలనుబట్టి దాని సాంద్రత మారదు. అంతెం దుకు? నిన్నో ప్రశ్న అడుగుత ను. సమాధానం చెబుతావా?'' అని ఆగి నావైపు చూశాడు.

నేను చెబుతానని చెప్పలేద . చెప్పననీ చెప్ప లేదు. మౌనంగా వాడు చెప్పే ది వింటున్నాను.

''యూనివర్శిటీలోనూ, మీ క సులోనూ అంత మంది అమ్మాయిలుంటే కేవల ఆమె ఒక్కదానీ మీదే నీకంత ప్రత్యేకమైన అభి మానం ఎందుకు? మిగతా అంతమందిని చూస్తే క గని ఫీలింగ్ ఒక్క మాలతిని చూస్తేనే ఎందుకు కం గుతుంది?''

వాడు నావైపు చూశాడు స మాధానం చెప్పమ న్నట్లుగా. నేను మిన్నకుండిపో యాను. తిరిగి వాడే చెప్పడం మొదలుపెట్టాడు.

''నాకు తెల్సు నీదగ్గర స మాధానం లేదని. ముందే చెప్పాగదా మీరు ప్రేమి ంచుకున్నారు. ఆ విషయం మీకూ తెల్సు. కానీ పై ఒప్పుకోరు. ఆడ మగ మధ్య పరిచయం ఆకర్ష ణతో ప్రారంభమై అనుబంధంతో ముడివడి స్నేహం నుంచి ప్రేమగా మారుతుంది. దాదాపు ప్రతి మనిషీ విడిపోయిన మనిషి గురించి ఆలోచిస్తూ బాధపడుతూ వుంటారు. కేవలం ఆలోచించ ం వల్ల ఎటువంటి లాభమూ లేదు. అసలు నువ్వె ందుకు బాధపడు తున్నావో కనీసం ఒక్కసారైనా ఆలోచించావా?

ఆమెతో నువ్వు స్నేహం చే వు. నీది స్నేహం అయితే- ప్రపంచంలో ఆమె ఒక్కటే కాదుగా ఇంకా కొన్ని కోట్లమంది న్నారు. వాళ్లతో స్నేహం చేయడానికి ప్రయత్నిం చు.

ఒకవేళ మీది ప్రేమ అ నుకున్నా కూడా చేయగలిగేదేమీ లేదు. ఎందు కంటే- 'ప్రేమించి పెళ్లి చేస్కోవా లి' అనే బేస్‌గా మీరు ప్రేమించ కోలేదు కాబట్టి.'

వాడు ఒక సమస్యను చాల కోణా ల్లోంచి విశ్లేషిస్తున్నాడు. వాడి విశ్లేషణావి ధానం, వివరించే పద్ధతీ...నన్ను కదల కుండా చేస్తున్నాయి.

''చూడూ...ఈ వయసులో ఆకర్ష ణకు ప్రేమ అనే పేరు పెట్టు కని జీవి తాన్ని, కెరీర్‌ను పాడుచేసు కోవద్దు. ఇవన్నీ తాత్కాలికమైన అనుభ ూతులు. వీటికే ప్రాముఖ్యతనిస్తూపోతే జీవితం అక్కడే ఆగిపోతుంది. నీ లక్ష్యాన్ని గుర్తుపెట్టుకో. ముందు దాన్ని ఎచీవ్ చెయ్యడానికి ప్రయత్నించు. వీలైతే- గొప్పవాళ్ల జీవితాన్ని చదవడానికి ప్రయ త్నించు.

ప్రేమించిన అమ్మాయిని మరిచిపోవడం అంత సులభం కాదని నాకూ తెలుసు. కానీ, తప్పదు. ప్రేమ వున్నచోట ఆనందంతోపాటు విషాదమూ వుంటుంది. ఒక పని చెయ్యడం వల్ల మనకెటు వంటి లాభమూ లేకపోతే ఆ పని చెయ్యకపోవడం వలన మనకు సమయం మిగులుతుంది. శ్రమా తగ్గుతుంది.

వినడానికి ఇదంతా కటువుగా అన్పించొచ్చు. మరీ మెటీరియలిస్టిక్‌గా మాట్లాడుతున్నాననుకో వచ్చు. కానీ వాస్తవ ప్రపంచంలోకి వచ్చి ఒకసారి ఆలోచించు. మానసికంగా అభివృద్ధి చెందని మని షికి ప్రేమ ఎంత ప్రోత్సాహాన్నిస్తుందో, మానసి కంగా అభివృద్ధి చెందిన మనిషికి అన్నిరకాలుగా అడ్డుపడుతుంది. ప్రేమ గొప్పదే! కానీ, తనకోసం మన జీవితాల్ని నాశనం చేసుకోమని అదెక్కడా చెప్పదు.

వివేకానందుడు చెప్పిన విశ్వజనీనమైన ప్రేమ పొందటం మనలాంటివాళ్లకి చాలా కష్టం. కనీసం, మనం మనకొచ్చిన సమస్యను అధిగమించగలిగే నైతిక స్థైర్యం పెంపొందించుకోకపోతే ఎలా?

జీవితంలో రకరకాల స్టేజీలుంటాయి. ఒక్కో స్టేజిలో మన ఐక్యూ ఒక్కోరకంగా వుంటుంది. ప్రేమించడం, ప్రేమించబడటం అనేది నీకు ఈ వయసులో ఆనందం కలిగించొచ్చు. మానసికంగా ఎదిగాక నీకు జిడ్డు కృష్ణమూర్తి పుస్తకాలు చదవాల నిపించవచ్చు. మనం ఒక దశనుంచి మరోదశకు ఎంత త్వరగా మారుతామన్న దానిమీదే మన మానసిక వికాసం ఆధారపడి వుంటుంది.

అందుకే- తాత్కాలికమైన సంతోషానికి ప్రాము ఖ్యత ఇవ్వడం మానుకో. భవిష్యత్తులో నీకేది ఉప యోగమో దానిగురించి దాన్ని పొందడానికి కృషి చెయ్యి. ఇపుడు నువ్వు కేవలం ఒకమ్మాయి ప్రేమకే ఆశపడుతున్నావు. రేపు నువ్వు గొప్పవాడి వైతే యుక్తవయసు వచ్చిన ప్రతి అమ్మాయీ నీగు రించే ఆలోచిస్తుంది. ఆ స్టేజికి నువ్వు వెళ్లాలని నేను మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాను.

ఇదంతా కేవలం నా అభిప్రాయమే. నా సల హానే. దీంట్లో నీకేది మంచిదనిపిస్తుందో ఆలోచించి చివరి నిర్ణయం నువ్వు తీసుకో.

నాకు తెల్సు- నువ్వు ఫీలింగ్స్‌కు ఎక్కువ ఇంపా ర్టెన్స్ ఇచ్చేవాడివని. పది నిమిషాలు ఒకమ్మాయితో మాట్లాడటం అనేది పదిలక్షల లాభం వచ్చే పని కన్నా నీకు ఎక్కువ సంతోషం ఇస్తే నువ్వు ఆ పది నిమిషాలు అమ్మాయితో మాట్లాడటానికే ప్రాము ఖ్యతనిస్తావని తెలుసు. కానీ, అన్నిసమయాల్లో మనిషి ఒకేలా వుండటం సాధ్యపడదు. నీ ప్రవర్త నను, నీ అభిరుచులను, నీ అభిప్రాయాలను ఇలాంటి సమయంలో కొద్దిగా మార్చుకో. అది చెప్పడానికే ఇంతగా వివరించి, విశ్లేషించి చెప్పాల్సివ చ్చింది.''

వాడు చెప్పడం ముగించాడు.

వాడు చెప్పిందంతా విన్నాక నాకు కొంచెం అర్థ మవుతుంది- నేనెందుకు బాధపడుతున్నానో? నా ఆలోచనావిధానం ఎలాటిదో?

ఇన్నిరోజులూ మాలతి పట్ల నా ఇష్టానికి కారణం- స్నేహం అనుకుంటుండేవాణ్ణి. కానీ, ఇప్పుడు వాడు వివరించి చెప్పాక అర్థమైంది అది స్నేహం కాదు ప్రేమని.

ఇన్నిరోజుల నా బాధలకూ, మనసు పొరల్లో నిక్షిప్తమై వున్న వ్యధకూ- అనుక్షణం నన్ను వెంబ డించే మాలతి ఆలోచనలకూ సమాధానం వాడి చ్చిన వివరణలో దొరికింది. వాడు చెప్పింది విన్న తర్వాత మనసు నిర్మలమవుతున్నట్లూ, హృదయ మంతా ప్రశాంతత ఆవరిస్తున్నట్లూ, అసలు ఇన్నాళ్ల నా బాధను ఎవరో క్షణంలో తొలగించి నట్టూ, ముఖ్యంగా ప్రేమ అలౌకికమైనదనీ, దాన్ని గురించి బాధపడటం మూర్ఖత్వమనీ దానికంటే ముఖ్యంగా ప్రేమతోపాటు ఇతర సంతోషాల్నీ ఆనందాల్నీ అనుభవిస్తూ కెరీర్‌ను డెవలప్ చేసుకోవాలనీ...అదంతా ఎంత ముఖ్యమైనదో తెల్సింది.

ఇప్పటి నా ఆలోచన- ఇంతకు ముందరి నా ఆలోచనలకన్నా ఆరో గ్యకరమైనదనిపిస్తుంది.

నిజం చెప్పాలంటే-

ఇంతకుముందు నా సంకుచిత మనస్తత్వాన్నీ, ఆలోచననూ తల్చు కుంటే నాకిపుడు నవ్వు వస్తుంది!

బహుశా- మెచ్యూరిటీ అంటే ఇదేనేమో!!!

★

